# ఇంటర్వ్యూ ★

రచన :
"రాధేయ"

ఆదర్శమైన చక్కని సంస్కారవంతుడై పట్టభద్రుడైన పాతికేళ్ళు వయసు మించని యువకుడిని మా కుటుంబంలోని బాలబాలికలకు ట్యూషను మాస్టారుగా నియమించుటకు దరఖాస్తులు కోరుచున్నాము. ఎత్తు 5 అడుగులు ఛాతి 80 సెం. మీ. బరువు 50 కిలోలు తగ్గకుండా వుండాలి. జీతం అలవెన్సులు కోరినంత ఇవ్వబడును. వారికి ఒక ప్రైవేట్ హౌస్ కూడా ఇవ్వబడుతుంది. దరఖాస్తు చేయగోరే అభ్యర్థులు తమ పాస్‌పోర్టు సైజు ఫోటోలు మూడు జతపరుస్తూ అన్ని అటెస్టెడ్ సర్టిఫికెట్స్ పంపాలి. ఇంటర్వ్యూ తర్వాత సెలెక్షన్ జరుగుతుంది.

ఎం. జగన్నాధరావు
ఇంజనీర్
గాలిగూడ చమన్
హైదరాబాదు-25

ఇది ఆ రోజు పత్రికలోని ఒక ప్రకటన.

ఒక నెల క్రితమే ఎం. ఎ. పట్టా నందుకొన్న సురేష్‌కు నిరుద్యోగుల జాబితాలో తానూ ఒకడై చేరిపోయాడు. నేటి మన దేశంలో అతి ముఖ్యమైన నిరుద్యోగ సమస్య నేటి విద్యావంతులందరినీ పీడిస్తూండేది. నేనెందుకు చదివానా? అన్పించింది సురేష్‌కు.

అమ్మా నాన్న కరువైన తన జీవితానికి అన్నయ్య అండగా నిలిచి ఎం. ఎ. వరకూ చదివించి తన బాధ్యత నెరవేర్చుకొన్నానని ఇక నీ శక్తిపై నిలబడమని శాసించాడు!

అప్పటినుండి మొదలైంది ఉద్యోగ వేటకు!

ఈ ప్రకటన చూసి నవ్వుకున్నాడు సురేష్! ఉపాధ్యాయుడు కావాలట! అందులోనూ పాతికేళ్ళు లోపు అందగాడు, పైగా మిలిటరీ సెలక్షన్ లా కొలతలు కూడా కావాలా! ఇదేం ఉద్యోగంరా బాబూ! ఇంతకీ ఆ పిల్లలకి కావలసింది చదువా? లేకుంటే అందమైన యువకుడా? అనే సందేహం వచ్చి నవ్వుకున్నాడు!

ఏది ఏమైనా వదిలిపెట్టకూడదు అప్లై చేసి తీరాలి అనుకొని వెంటనే అన్ని సర్టిఫికెట్లతో పాటు తన ఫోటోలను జతచేసి రెడీ చేసుకున్నాడు.

తను టై కట్టుకొని తీయించుకొన్న ఫోటోలను మరీమరీ చూసుకొని మురిసిపోయి పరవాలేదు అందగాళ్ళలో నేనూ ఒకణ్ణే! ఇంత అందగాణ్ణి కాబట్టే క్లాసులోని ప్రతి ఆడపిల్లా నాతో పరిచయం పెంచుకోవాలని ప్రయత్నిస్తూండేవారు. నేనేదో సహనం కలవాడినై మితంగా మాట్లాడుతూ ఇంతవరకూ నెట్టుకొచ్చాను. లేకుంటే ఆ యువతులెంతమందికి శత్రువుగా మారివుందునో. అంటూ గతస్మృతులను నెమరువేసుకున్నాడు సురేష్.

ఆ ప్రకటనలో వున్న అర్హతలన్నీ తనకున్నాయి అన్పించింది తనకు.

ఆ కవరును తానే స్వయంగా పోస్టుచేసి వచ్చాడు సురేష్!

ఇరవై రోజుల్లో ఇంటర్వ్యూకు రమ్మని వచ్చింది. నిరాశతోనున్న సురేసును ఆశ్చర్యంలో ముంచివేసిందనే చెప్పాలి!

ఈ తొలి ప్రయత్నంలోనే విజయాన్ని

నాకు ప్రసాదించు స్వామీ అని దేవుణ్ణి మనసు తీరా ప్రార్థించాడు.

అన్నగారి ఆర్డర్, వదినగారి పర్మిషన్ తీసుకొని ప్రయాణానికి సిద్ధమయ్యాడు. తనకున్న మంచి దుస్తుల్లో రెండు జతలు సూట్ కేస్ లో సర్దుకొని స్టేషన్ కు బయలుదేరాడు!

ఇంకా ట్రెయిన్ రావటానికి అర్ధ గంట టైముంది!

ఆ ఇంటర్వ్యూలో ఏ ప్రశ్నలు వేస్తారో? వాటికి ఏమని సమాధానం చెప్పాలో? ఎన్నడూ ఇంటర్వ్యూ అనుభవం లేని సురేశ్ కు మనసులో భయం మొదలైంది! మొదటి ఇంటర్వ్యూకే ఇలా బెంబేలు పడిపోతే ఈ జీవితంలో ఇంకెన్ని ఇంటర్వ్యూలకు హాజరు కావలసి వస్తుందో... అంటూ తనకు తానే ఓదార్పు చెప్పుకొన్నాడు!

ఇలా అంతులేని ఆలోచనలతో అర్థగంట ఎప్పుడో గడిచిపోయింది!

ఇంతలో ట్రైన్ వచ్చేసింది.

హడావుడిగా దగ్గరలో నున్న కంపార్టుమెంట్లో ఎక్కి నిలుచున్నాడు. అసలే రద్దీగా నున్న ఆ జనసమూహంతోపాటు హైదరాబాదువరకూ ప్రయాణం చేయటం కష్టమనిపించింది.

ప్రక్క స్టేషనులో ఒకరిద్దరు దిగిపోగానే ఎలాగో కష్టపడి సీటు సంపాదించుకొని తేలిగ్గా ఊపిరి పీల్చుకొన్నాడు.

అబ్బబ్బ! నన్ను చంపేస్తున్నార్రా బాబూ! రక్షించండి మొర్రో! వెధవ మూక ఈ రోజే ఇంత రష్ గా ఉండి చావాలా? చచ్చానురా దేవుడోయ్! అంటూ బిగ్గరగా కేకలు వినపడగానే ఉలిక్కిపడి కంపార్ట్ మెంటంతా కలియజూశాడు సురేశ్. చక్కని పంచెకట్టు నెత్తిపై పిలక, నుదుట విభూతి రేఖలతో నడి వయసులోని ఓ వృద్ధమనిషి బిగ్గరగా అరుస్తున్నాడు.

ఆ రద్దీలో ప్రక్కవాడెవడో అతని కాలు పచ్చడి చేశాడు. అసలే అల్పశక్తిగల ఆ పెద్ద మనిషి విలవిల్లాడిపోతున్నాడు! ఆయన పడే అవస్థ చూసి జాలిపడి వెంటనే తానులేచి మీరిక్కడ కూర్చోండి! పాపం ఎంతవరకని అలా నిలబడ ప్రయాణం చేస్తారు! అంటూ తను కూర్చున్న సీటును త్యాగం చేశాడు.

నా బాబు! ఎంత దయగల మనసయ్యా నీది!

కావలెను

మా ఫ్యాక్టరీలో తయారుచేసే జంకాళాలు మరియు బెడ్ షీట్లు ప్రసిద్ధిగాంచినది. వాడిన ప్రతివారూ మెచ్చుకుంటున్నారు. వీటికి ప్రతినిధిగా నున్నవారు కమిషన్ రూపేణ మంచి ఆదాయాన్ని పొందుతున్నారు.

అభిరుచిగలవారు ధరఖాస్తులు చేయవచ్చు.

——: వివరములకు :——

J. P. M. Textiles,

P. B. No. 60 :: BHAVANI - 638 301.

అంటూ అష్టోత్తర నామాలతో పొగిడి పొగిడి సీటులో చతికిలబడ్డాడు ఆ పెద్దమనిషి!

ముక్కుపొడి డబ్బా తీసి దట్టంగా పట్టించాడు. బాబూ! ఇంతకీ మీదేవూరన్నావ్! అన్నాడు సంభాషణ కుపక్రమిస్తూ.

నేనేమీ అనలేదండీ!

అహా! అలా కాదు...ఏ వూరని నేనడుగుతున్నానయ్యా.

రామాపురమండీ! అన్నాడు వినయంగా సురేశ్.

పెద్దవాళ్ళతో సంభాషించాలంటే బెరుకుగా వుంటుంది సురేశ్ కు.

నా పేరు అవధానులు అంటారు! హైదరాబాదువరకూ పోతున్నాను అంటూ తనకు తానే పరిచయం చేసుకున్నాడా పెద్దమనిషి!

అప్పుడా పెద్దమనిషి పైన ఎక్కడాలేని కోపమొచ్చేసింది సురేశ్ కు. ఏదో ప్రక్కస్టేషనులోనైనా దిగిపోతాడు గదా! అందాక నిల్చోపెట్టడం ఎందుకని తన సీటు ఇస్తే ఇలా హైదరాబాదు వరకూ తిష్ఠ వేసుక్కూర్చుంటాడనిముందే తెలిసుంటే అసలు సీటు ఇచ్చేవాడిని కాదు సుమా అనుకున్నాడు మనసులో.

(సశేషం)

WECO

మోటార్లు-పంపులు

మరియు

మోనోబ్లాక్ లు


* చక్కని పరుగు.
* చిరకాల మన్నిక.
* ఖర్చులో తక్కువ.

IS No. 325

ISI

—: మా తయారింపులు :—

* 3 ఫేస్ ఎలెక్ట్రిక్ మోటారులు.
* సింగిల్ ఫేస్ మోటారులు
* సెంట్రిఫ్యూగల్ పంపులు.
* డొమెస్టిక్ పంపులు.
* మోనోబ్లాక్ సెట్స్.



: తయారించువారు :

Phone Office: 87-206 Resi: 32510 Grams: "TERMINALS"

వేక్ ఫీల్డ్ ఇంజినీరింగ్ కంపెని

పీలమేడు [తపాల పెట్టె నెం. 1623] కోయంబత్తూరు - 641 004.

స్టాకిస్టులు:— శ్రీ వరదరాజా ఏజెన్సీస్, 4.5.168, మహాకాళి వీధి, సికిందరాబాద్ - 500 003.

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali Street, Madras-600 001.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47 & 49, Badrian Street, Madras-600 001.